రాగం: రేవతి

తాళం: ఆది

నానాటి బతుకు నాటకము

కానక కన్నది కైవల్యము

1. పుట్టుటయు నిజము పోవుటయు నిజము

నట్టనడిమి పని నాటకము

యెట్ట నెదుట కలది ప్రపంచము

కట్టకడపటిది కైవల్యము

2. తెగదు పాపము తీరదు పుణ్యము

నగినగి కాలము నాటకము

యెగువనె శ్రీవేంకటేశ్వరుడేలిక

గగనము మీదిది కైవల్యము